జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 2 ఏప్రిల్ 2026 పేజీలు : 14






2 లో..

## మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

# ఫుట్ పాత్‌లు ఆక్రమిస్తే సహించేది లేదు

విగ్రహాల తరలింపుకు పది రోజుల గడువు

టాకా రోడ్, చర్చ్ బజార్, హాస్పిటల్ బజార్లు 40 పీట్లకు విస్తరణ

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్




2 లో..



## రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూడండి..!

సబ్ కలెక్టర్‌కు రైతు సంఘం ఫిర్యాదు

రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

2 లో..



## లేబర్ కోడ్‌లు రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి.. సిఐటియు

2 లో..

# క్రీడా విద్యార్థులను అభినందించిన కలెక్టర్ చంద్రశేఖర్

**మల్లేపల్లి,ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):**

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాల క్రీడా విద్యార్థులను నల్గొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అభినందించారు. ఇటీవల గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా పోటీలలో పాల్గొని 11 పథకాలు సాధించారు. వీరిలో ఇద్దరు గోల్డ్ మెడల్, ముగ్గురు విద్యార్థులు సిల్వర్ మెడల్, ఆరుగురు విద్యార్థులు కాంస్య మెడల్ ను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు విద్యార్థులను కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లి మర్యద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను సన్మానించి అభినందించారు. గెలుపుకు అంగవైకల్యం అడ్డు రాదని ఉన్నత ఆశయాలను ఎంచుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, సురేష్, చంద్రయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూడండి..!

**సబ్ కలెక్టర్ కు రైతు సంఘం ఫిర్యాదు**

**రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం**

**– మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):**

రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గిట్టుబాటు ధర కల్పించకుండా మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారంటూ, గిట్టుబాటు ధర అందేలా చూడాలంటూ గురువారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుందన్నారు. రైతు భరోసా సకాలంలో ఇవ్వడంలో విఫలమైందన్నారు. పంట పెట్టుబడులు పెరిగాయని, సకాలంలో యూరియా అందక రైతులు అష్ట కష్టాలు పడి పంటలు పండించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇన్ని కష్టాలకు ఓర్చి అప్పులు చేసి రైతులు పంటలు పండిస్తే గిట్టుబాటు ధర చెల్లించడంలో రైస్ మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కోతల సీజన్ ప్రారంభంలో జె ఎస్ ఆర్, చింట్లు, హెచ్ఎంటి తదితర సన్నరకంధాన్యాలకు క్వింటాకు 2750 రూపాయల ధర చెల్లించిన మిల్లర్లు, కోతలు ఎక్కువై ధాన్యం విపరీతంగా రావడంతో సిండికేట్ గా మారిన మిల్లర్లు రకరకాల కొర్రీలు పెట్టి ధరను అమాంతం క్వింటాకు 2450 రూపాయలు చెల్లిస్తామని, ఇష్టమైతే ఇవ్వండి లేకపోతే లేదంటూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. రైతుల ఆరుగాలం శ్రమను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకొని గిట్టుబాటు ధర కల్పించేలా సబ్ కలెక్టర్ కృషి చేయాలని కోరారు. పెరిగిన సాగు వ్యయం దృష్టిలో ఉంచుకొని క్వింటాకు మూడు వేల రూపాయలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి రామ్ రెడ్డి, మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, పిల్లుట్ల సైదులు, లక్ష్మీనారాయణ, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ లు ఆక్రమిస్తే సహించేది లేదు

**విగ్రహాల తరలింపుకు పది రోజుల గడువు**

**టాకా రోడ్, చర్చ్ బజార్, హాస్పిటల్ బజార్లు**

**40 పీట్లకు విస్తరణ**

**– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):**

ప్రత్యామ్నాయం చూపిస్తాం .. ఫుట్ పాత్ లు ఆక్రమిస్తే మాత్రం సహించేది లేదంటూ స్పష్టం చేశారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెరుగుతున్న మిర్యాలగూడ పట్టణంలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు చర్యలు వేగవంతం చేశారు. హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుండి ఈదులు కూడా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని సబ్ కలెక్టర్ తెలిపారు. రోడ్డు మధ్యలో సుందరమైన గార్డెనింగ్ తో కూడిన డివైడర్లు, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ పనులకు అడ్డుగా ఉన్న మహనీయుల విగ్రహాలను ఎవరి భావోద్వేగాలు దెబ్బతినకుండా, గౌరవప్రదంగా వేరే ప్రాంతాలకు తరలించనున్నట్లు తెలిపారు. పట్టణంలో మొత్తం 17 విగ్రహాలను గుర్తించినట్లు ఆయా విగ్రహాల కు సంబంధించిన కమ్యూనిటీలు సామాజిక సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏప్రిల్ 15 లోపు విగ్రహాలకు పునరావాసం కల్పించాలని కోరారు. నిర్ణీత గడువు ముగిసిన అనంతరం మున్సిపాలిటీ సిబ్బంది తొలగింపు ప్రక్రియ చేపడుతుందన్నారు. డ్రైనేజీలపైన పాదాచారులు నడిచే విధంగా ఫుట్పాతులను నిర్మిస్తున్నామని కానీ వాటిపై తోపుడు బండ్లు, వాహనాలు నిలిపి ఉంచటం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని తొలగించేందుకు సదరు వ్యాపారులు ఆక్రమణదారులు సహకరించాలని కోరారు. తొలగించిన చిరు వ్యాపారులకు ఫ్లైఓవర్ కింద వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ప్రాంతాలలో ప్రత్యామ్నాయ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ మాస్టర్ ప్లాన్ ప్రకారం టాటా రోడ్, చర్చి రోడ్డు, ప్రైవేట్ హాస్పటల్లో బజార్లను 45 అడుగుల మేర విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆక్రమాల కారణంగా అత్యంత రద్దీగా ఉండే ఈ బజార్లు 15 నుండి 25 అడుగుల పరిమితమయ్యాయని అన్నారు. ఫైర్ ఇంజన్ అంబులెన్స్ లో వంటి అత్యవసర వాహనాలు సులభంగా వెళ్లేలా రోడ్డు ఆక్రమించిన ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణ తొలగించాలని, లేనిపక్షంలో నోటీసులు అందజేసి కూల్చివేతలు చేపడతామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడను ఆదర్శ పట్టణంగా సుందరీకరించేందుకు అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు, మిషన్ భగీరథ నీటి సరఫరా, చెరువుల అభివృద్ధి వంటి పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. 20 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ ను ప్రక్షాళన చేయనున్నట్లు తెలిపారు. కోర్టు ఆదేశాలు ఉన్నందున త్వరలోనే నూతనంగా టెండర్లు పిలిచి,దళారీ వ్యవస్థ లేకుండా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. పట్టణ అభివృద్ధికి సకాలంలో పనులు చెల్లించి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు వ్యాపారులు సహకరించాలని కోరారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనదారులు సహకరించాలన్నారు. 10 గంటల తర్వాత శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా షాపులు కట్టేయాలన్నారు. బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మద్యం సేవిస్తూ, అర్ధరాత్రుల్లో రోడ్లపైకి వచ్చే వాహనదారులపై చర్యలు చేపడతామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. మిర్యాలగూడను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు పోలీస్ రెవిన్యూ మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ముందుకు పోతున్నామన్నారు. ప్రజలు నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

**మున్సిపల్ చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు**

కోదాడ టౌన్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని 19, 26 వార్డులలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి స్థానిక కౌన్సిలర్లు కొల్లా కోటిరెడ్డి, నేహానాజ్ లతో కలిసి మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి పథకాన్ని అర్హులైన వారందరికీ చేరవేస్తామని పేర్కొన్నారు. తమ వార్డుల్లోని మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం పట్ల కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబాబు, ముంద్ర రామారావు, ధరావత్ హాజీనాయక్, పోటు రంగారావు, బాగ్దాద్, భాజాన్, యాదగిరి రావు, ఖాదర్, మౌలానా, నాగేశ్వరరావు, ఫాయిమ్ తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ లు రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి.. సిఐటియు

**పాత చట్టాలను యధాతధంగా అమలు చేయాలని డిమాండ్**

**నల్లగొండ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి )**

కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న. 29 చట్టాలను రద్దుచేసి. తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్ లు డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో మున్సిపల్ హాజరు పాయింట్ల దగ్గర, హమాలీ , పవర్లూమ్, భవన నిర్మాణ రంగా కార్మికుల పని ప్రదేశాలలో పలుచోట్ల 4 లేబర్ కోడ్ల అమలును నిరసిస్తూ బ్లాక్ డే, నిరసనలు, చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ. కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లు తెచ్చిందని ఆరోపించారు. వాటిని వెంటనే రద్దుచేసి. పాత చట్టాలను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను అమలు చేయమని. అసెంబ్లీలో తీర్మానం చేసిందని. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రం లో కూడ అమలు చేయమని. అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు 2022 ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంలో కార్మిక వర్గం అంతా ఐక్యంగా సిద్ధపడి ఉన్నారని హెచ్చరించారు. పట్టణంలో పలుచోట్ల జరిగిన నిరసన కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు,హమాలి యూనియన్ కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, పందుల లింగయ్య,జీడిమెట్ల నరసింహ,దర్శనం ఎల్లమ్మ, నాగుల కరుణ, వీరబాబు, అంజయ్య, ముషంగిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పౌల్ట్రీ కార్పోరేట్ సంస్థల వలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు

## సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన చికెన్ షాప్ యాజమానులు

మిర్యాలగూడ,ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):

పౌల్ట్రీ కార్పొరేట్ సంస్థలు అనుసరిస్తున్న విధానాల వలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గురువారం చికెన్ షాప్ ఓనర్లు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. చికెన్ షాప్ ఓనర్స్ అండ్ ట్రేడర్స్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బంద్ లో భాగంగా షాపులు మూసివేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పౌల్ట్రీ రంగంలో కార్పొరేట్ సంస్థలు కమిషన్ తగ్గించడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. గతంలో కరోనాతో పౌల్ట్రీ రంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు కార్పొరేట్ సంస్థల వైఖరితో తమ పరిస్థితి మరీ ఘోరంగా ఉందని, కరెంట్ బిల్లులు, పనివాళ్ళ జీతాలు,షాపు అద్దెలు వెళ్లడం లేదని, షాపులు నిర్వహించటం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బాధలను, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కమిషన్ పెంచే విధంగా పౌల్ట్రీ కార్పొరేట్ సంస్థలపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రాంబాబు, పేలపోలు శ్రీనివాస్, రియాజ్ భాయ్, తిరుమల రావు, షఫీ, కార్యవర్గ సభ్యులు చికెన్ షాపుల యజమానులు పాల్గొన్నారు.






# అనుమతులులేని లక్కీడ్రా స్కీమ్ లు పెడితే చర్యలు తప్పవు..! - వాడపల్లి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి



దామరచర్ల, ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):

ప్రభుత్వ అనుమతులు లేకుండా లక్కీ డ్రా స్కీం లంటూ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాడపల్లి ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. గ్రామాలలో పండుగలు, తిరునాళ్ళని దృష్టిలో పెట్టుకొని ప్రజల అమాయకత్వాన్ని ఆశలను అడ్డుపెట్టుకొని కొంతమంది వ్యక్తులు ఆకర్షణీయమైన బహుమతులు ఇస్తామని ఆశ చూపుతూ లక్కీ డ్రా అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. లక్కీ స్కీమ్ ల పేరిట బ్రోచర్లు విడుదల చేస్తే , అరెస్టులు చేస్తామని హెచ్చరించారు. అనుమతుల్లేని ఇలాంటి లక్కీ డ్రా వ్యవస్థను నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని ప్రజలను కోరారు. మండలంలో ఎక్కడైనా ఇలా లక్కీ డ్రాల పేరిట వసూళ్లకు పాల్పడే వారి సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇది హెచ్చరికగా భావించి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలి

## సర్పంచ్ అమర బోయిన మట్టయ్య

మునగాల, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):

మునగాల మండలం గణపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలను కల్పిస్తున్నదని తెలిపారు. జూన్ నెల నుంచి విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నందున ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపల్ పందిరి నర్సిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధతో నాణ్యమైన విద్యాబోధనతో




పాటు డిజిటల్ విద్యను కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుందరి, శ్రీనివాసరావు, కొల్లు వెంకటేశ్వర్లు, గల్లా ఉపేందర్, గజ్జల వెంకటరెడ్డి, జయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

నాంపల్లి,ఏప్రిల్,01(ప్రజా జ్యోతి):

బీజేపీ ప్రభుత్వం ఇటీవల తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రభుత్వంపై కార్మిక వర్గం సమస్యల పోరాటాలు చేస్తుందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. బుధవారం నాంపల్లి లో లేబర్ కోడ్స్ అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యానర్ తో నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు వ్యతిరేక కార్మిక హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్స్ రద్దు చేసేంత వరకు పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ విధానాలు మార్చుకోకపోతే ప్రజా




ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, మరియమ్మ, లలిత, నీలిమ, రాములమ్మ, ఈరమ్మ, పార్వతమ్మ, సులోచన, నాగమ్మ, వెంకటయ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు శ్రేష్టమైన ఆహారాన్ని అందించాలి

మునగాల ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి

మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలోని అంగన్వాడి ఒకటో సెంటర్ ను మొదటి పోషక ఆహార ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఇందిరా నరసయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మరియు చిన్నారులకు శ్రేష్టకరమైన పోషక ఆహారం అందించాలని గర్భిణీ స్త్రీలకు తగిన ఆరోగ్య సూచనలు చేయాలని వారికి ఎప్పటికప్పుడు మంచి ఆహారం తీసుకునే విధంగా అంగన్వాడి టీచర్ మరియు ఆయాలు ఆరోగ్య సూత్రాలు తెలపాలని వారికి సూచించారు అంగన్వాడీలో పిల్లల సంఖ్య పెరిగే విధంగా తల్లులు చిన్నారులలను ప్రభుత్వ అంగన్వాడి కేంద్రానికి పంపించే బాధ్యతలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు అంగన్వాడీ టీచర్ నందిపాటి సృజనారాణి ఆయా అనసూయ గర్భిణీ మరియు బాధిత స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి ): కేంద్రంలో రెండోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం కార్మికుల పొట్ట కొట్టినట్లేనని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి నాలుగు లేబర్ కోడ్లు అమల్లోకి వస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడానికి వ్యతిరేకంగా ఏప్రిల్ ఒకటో తేదీని భారత జాతీయ కార్మిక సంఘాల పిలుపునందుకొని ఈరోజు కార్మికులందరూ కలిసి బ్లాక్ డే ను ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మెడబోయిన నరసింహ,చెరుకు శ్రీకాంత్, మధు,శ్రీను, రాజేష్,వెంకన్న, శ్రీను,సైదులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు

## - మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి

హాలియా,ఏప్రిల్1(ప్రజా జ్యోతి)

రహదారులపై అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ వ్యాపారం చేపట్టినట్లయితే కఠిన చర్యలు






తీసుకుంటామని హాలియా మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి హెచ్చరించారు.బుధవారం మున్సిపల్ సిబ్బంది ఎస్ ఐ సాయి ప్రశాంత్ పోలీస్ ల సహాయంతో ప్రధాన రహదారులను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న తోపుడు బండ్లు ఫాస్ట్ ఫుడ్ డబ్బాలు షాపుల ముందు ఫుట్ పాత్ పై వ్యాపారం నిర్వహిస్తున్న సామాగ్రిని తొలగించి యజమానులకు జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఆక్రమ నిర్మాణాలు చేపట్టిన రోడ్లను ఆక్రమించిన వాటిని తొలగించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తోపుడుబండ్ల నిర్వాహకులు రోడ్డును ఆక్రమించి ఒకేచోట స్థిరంగా వ్యాపారం చేస్తూ ప్రజల రాకపోకులకు అంతరాయం కలిగించరాదని వ్యాపారం ముగిసిన వెంటనే బండ్లను రహదారులపై ఉంచకుండా ఇండ్లకు తీసుకువెళ్లాలని సూచించారు.రోడ్లపై తోపుడు బండ్లు ఉంచినట్లయితే బండిని సీజ్ చేస్తామని తెలిపారు. వ్యాపారస్తులు మున్సిపల్ నిబంధనలకు వ్యతిరేకంగా ఫుట్ పాత్ పై వ్యాపారం నిర్వహిస్తే అట్టి యజమానులపై చర్యలు జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఏనుగుల పద్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



మోత్కూరు మే 1 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ఏనుగుల మత్స్యగిరి తల్లి పద్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) ద్వారా రూ.43,000 విలువైన చెక్కును బుధవారం అందజేశారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో ఈ సహాయం మంజూరైంది.
ఈ చెక్కును మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మ యాదయ్య సహకారంతో 5వ వార్డు సభ్యులు వంగూరి శ్రీకాంత్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ ఎస్కే సాజిద్ పాషా, ఎలుగు కోటిలింగం, దేవసరి రాములు, వలపు యాదయ్య, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ సహాయం అందించిన ముఖ్యమంత్రి మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 13 వార్డులో మంచినీటి సమస్యకు పరిష్కారం

నార్కట్ పల్లి, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి ): పట్టణ కేంద్రంలోని 13 వ వార్డులో మోటర్ కాలిపోయిన నేపథ్యంలో, ప్రజలకు నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు కలపకుండా వెంటనే మేజర్ రాపర్తి సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ గ్రామ పంచాయత్ సిబ్బందితో కలిసి కొత్త మోటర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి సిహెచ్ రవికుమార్, వార్డు సభ్యులు మట్టిపల్లి




శ్రీనివాస్, పర్రెపాటి సైదులు, జిల్లా ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలాఖరు వరకు ఎస్సారెస్పీ సాగునీరు విడుదల చేయాలి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, ఏప్రిల్ 1,(ప్రజా జ్యోతి):

ఎస్సారెస్పీ సాగునీరు జలాలు ఈ నెల 3వ తారీకు వరకే చివరి విడత నీటి విడుదల పూర్తి అవుతుందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించడం తో తుంగతుర్తి మండలం లో రెండువేల ఎకరాల వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉందని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఏప్రిల్ నెలాఖరు వరకు నీటి విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం తహసీల్దార్ దయానందం కు మెమొరాండం అందించి మాట్లాడారు.ప్రభుత్వం నీటి విడుదల ఆలస్యంగా విడుదల చేయడం వలన రైతులు లేటుగా నాట్లు వేశారని,వాటిని కాపాడేవిధంగా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే ప్రజాపాలన.. సమావేశాల్లో రైతాంగం ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,మండలనాయకులు.శ్రీ తునికి సాయిలు గౌడ్, గోపగాని రమేష్,తడకమళ్ళ రవికుమార్, సోమనర్సయ్య. వెంకటయ్య. వెంకటేష్. సాయికిరణ్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

## సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం

మునగాల,ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి

దేశవ్యాప్త కార్మికవర్గం పై నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యల్ని ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం అన్నారు, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపుమేరకు (ఏప్రిల్1 బ్లాక్ డే) సందర్భంగా బుధవారం ఏఐటీయూసీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే నిరసన వ్యక్తం చేస్తు రాస్తారోకో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చి ఎన్నో ఏండ్లుగా పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను హరిస్తుందని అన్నారు, దేశవ్యాప్తంగా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేసేందుకు చట్టం తేవాలని కార్మికులు ఒకవైపు పోరాడుతుంటే మరొకవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు వల్ల శ్రమకు తగ్గ వేతనం రాకపోగా వెట్టి చాకిరి పెరిగిపోయి అదనపు పని గంటలు పెరిగి యాజమాన్యానికి ఊడిగం చేయాల్సిన పరిస్థితి వస్తుందని, కార్మిక హక్కులు హరించబడి యూనియన్ల ఏర్పాటు, కార్మిక సంఘాల ఎన్నికలు, కార్మిక సంఘాల సభలు సమావేశాలు నిర్వహించుకునే అవకాశం కూడా లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు, కార్మిక వర్గ శ్రేయస్సుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన4 లేబర్ కోడ్లను తక్షణమే ఎత్తివేయాలని, దేశవ్యాప్తంగా కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా, ఉచిత వైద్యం, ఉచిత విద్య, అందిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, ఏఐటీసీ నాయకులు నాగుల మహేష్ , దుస్సాకరుణాకర్, అనంతుల నాగలింగం, జి శివ ,నాగేష్, తోకల సతీష్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం సీనియర్ నాయకుడు జలగం సోమయ్య మృతి

**మునగాల ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**



నేలమర్రి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ జలగం సోమయ్య బుధవారం మధ్యాహ్నం మరణించారు. ఆయన మృతి పట్ల స్థానికులు, పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు స్మరణీయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా నేలమర్రి సిపిఎం గ్రామ శాఖ తరఫున ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# వృత్తి కోర్సుల్లో చేరితే ప్రభుత్వ ఉద్యోగాలు త్వరగా వస్తాయి

## ప్రిన్సిపాల్ గోద సంపత్ గౌడ్



**భువనగిరి,ఏప్రిల్ 1 సామాజిక తెలంగాణ**

సంధ్య,పారా మెడికల్ కళాశాల,పోస్టర్ ఆవిష్కరి చిన కళాశాల,కరస్పాండెంట్ సింగణబోయిన మల్లేశం,ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గోద సంపత్ కుమార్,మాట్లాడుతూ పారా మెడికల్ వృత్తి విద్య కోర్సుల ద్వారా త్వరగా భవిష్యత్తులో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఉద్యోగాలు త్వరగా వస్తాయని,ఎక్కడికెళ్లిన తమ స్వంత కాళ్ళ పై నిలబడి ఉద్యోగాలు చేసుకోవచ్చు అని అన్నారు.అలాగే ప్రభుత్వం కూడ వృత్తి విద్య కోర్సులు చేసిన విద్యార్థులకు అనేక ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు తమ కళాశాల లో చేరి తమ బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు నిలుగొండ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవదంపతులకు ఆశీర్వాదం

నార్కట్ పల్లి, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి): నార్కట్ పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి చొక్కయ్య--పద్మజ దంపతుల ముద్దుల కుమార్తె శ్రావణి వివాహం వినయ్ కుమార్ యాదవ్ తో మునుగోడు పట్టణంలోని పి ఆర్ ఆర్ గార్డెన్స్‌లో అంగరంగ వైభవంగా జరిగింది.వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లెంల లింగయ్య , 6వ.వార్డు మెంబర్ బకారం జనార్ధన్ , వెలుతురు రిపోర్టర్ లింగాల ముత్తయ్య , సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మంద గోపాల్ మంద శంకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# రైతులను నిలువునా ముంచుతున్న మిల్లర్లు

## – రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):**

ఆరుగాలం శ్రమించిన రైతులను సిండికేట్ అయిన మిల్లర్లు నిలువునా ముంచుతున్నారని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. గురువారం పలు మిల్లుల వద్ద రైతులే ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి, రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండోవదిగా ప్రసిద్ధిగాంచినటువంటి మన మిర్యాలగూడ రైస్ మిల్లులలో గత వారం రోజుల క్రితం ఒక క్వింటా వడ్లకు 2750 రూపాయలు ఖరీదు పెట్టి కొన్నటువంటి మిల్లర్లు, రోజుకు వంద రూపాయలుతగ్గించుకుంటూ వచ్చి నిన్న ఒక్కరోజే ఉదయం క్వింటాకు 2600 రూపాయలు, మధ్యాహ్నం 2500,రాత్రి 2400 రూపాయలు ఖరీదు చేయడం జరిగిందన్నారు.ఒక్క రోజులోనే 200 రూపాయలు ధర తగ్గించి ధాన్యాన్ని కొనుగోలు చేసినారని,గురువారం 2400 నుంచి 2250 వరకు ఖరీదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరకు ఒక హద్దులేదని మిల్లర్లు కొనుగోలు చేసే ధాన్యాన్ని చూస్తుంటే అర్థమవుతోందన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి గింజ గింజ పోగు చేసి మిల్లుకు తోలుకొని వస్తే దానికి అనేక కొర్రీలు పెట్టి ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసే ప్రయత్నాలుకొనసాగిస్తున్నారన్నారు.ఒక్కొక్క ఏరియాలో రోజుకు ఒక మిల్లు ఖరీదు లేదని కొనుగోలు చేయకుండా ఆపి సాయంత్రం కల్లా రైతులు ఒకేసారి ధాన్యాన్ని తీసుకొని రావటం వలన వాళ్ళ ఇష్టానుసారంగా ఖరీదు చేస్తా ఉన్నారని,దాని వలన రైతులు పెట్టినటువంటి పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. భారతదేశం లో ఎవరికైనా విలువ ఉన్నది గాని ధాన్యాన్ని పండించే రైతుకు మాత్రం ఏ మాత్రం విలువ లేదని అర్థమవుతావుందని వాపోయారు.రైతే ఈ దేశానికి వెన్నుముక అంటున్న ఈ ప్రభుత్వాలు రైతుల కష్టాలు మాత్రం ఏమాత్రం పట్టించుకోవటం లేదన్నారు. వారన్నారు ఈ దేశంలో వస్తువులు తయారు చేసే ప్రతి ఒక్కరు తమ వస్తువు రేటును నిర్ణయిస్తాడు కానీ,రైతుపండించినటువంటి పంటకు మాత్రం రేటుని మిల్లర్లు నిర్ణయిస్తున్నారని ఇది దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు రేటు వచ్చే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంద స్వామి,వేణు,కిరణ్, వెంకటయ్య,రవి,గోవిందు నగేష్, రామకృష్ణ, వరప్రసాద్, వరుణ్, సింహాద్రి తదితర రైతులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాల రాస్తే.. ప్రభుత్వాలకు చరమగీతం పాడేలా ఉద్యమిస్తాం...!

## – సిఐటియునాయకులు మల్లు గౌతమ్ రెడ్డి,రవి నాయక్

**మిర్యాలగూడ ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):**

కార్మిక హక్కులను కాలరాసే ప్రభుత్వాలకు చరమగీతం పాడేలా ఉద్యమిస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతమ్ రెడ్డి, సహాయ కార్యదర్శి రవి నాయక్ లు అన్నారు.కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను సవరించే పేరుతో కార్మిక వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి,ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తామని ప్రకటించిన నిర్ణయాన్ని తీవ్రంగా నిరసిస్తూ భారత జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం సి ఐ టి యు ఆధ్వర్యంలో బ్లాక్ డే గా పాటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం, కార్పొరేట్ ప్రయోజనాల కు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు వివిధ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించబడినా యన్నారు.కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ వ్యతిరేకతనుతెలియజేశారు.కార్మికుల హక్కులను పరిరక్షించే వరకు, ఈ కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి.ఈ కార్యక్రమం లో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు, మిర్యాలగూడ అధ్యక్షుడు వల్లాల రవి, కోడి రెక్క మల్లయ్య, ఉంగరాల వెంకటి, వెంకటయ్య,పసల ఇన్నయ్య,కుమేర జానీ,ఉపేందర్,జల్లా రాంబాబు, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో మహిళా సాధికారతకు పెద్దపీట

## ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ ఘనంగా

**కోదాడ టౌన్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**



కోదాడ పట్టణంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు పేర్కొన్నారు. పట్టణంలోని 34 వార్డులలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్లు కొల్లా గంధం బాలేంద్ర, పాండు తదితరులు పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి పథకాన్ని అర్హులైన వారందరికీ చేరవేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. తమ వార్డుల్లోని మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం పట్ల కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంధం పాండు, కంపాటి పుల్లయ్య, గుండెపోగు రమేష్, కాసర్ల సత్యవతి, కుడుములు లక్ష్మీనారాయణ, పల్లపు కృష్ణమూర్తి, పందిపోటి శ్రీను, నెమ్మది దేవమని తదితరులు పాల్గొన్నారు..

# ధరిత్రి దినోత్సవం సదస్సు కరపత్ర ఆవిష్కరణ

## అటవీ శాఖ డివిజనల్ నల్లగొండ అధికారి వై శ్రీనివాస్



**మునుగోడు, ఏప్రిల్, 01, (ప్రజా జ్యోతి)**

దరిత్రిని కాపాడుకోవడం ప్రజల అందరి బాధ్యత అని నల్లగొండ డివిజన్ అటవీశాఖ అధికారి వై శ్రీనివాస్ అన్నారు ఈ నెల 22న ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం నిర్వహించే సదస్సు కరపత్రాన్ని మునుగోడు అటవీ ఆఫీస్ యందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిని కాపాడుకోవాలంటే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరు పాటించాలి అదేవిధంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా కాలుష్య కారకాలను వాడకుండా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ ధరిత్రి దినోత్సవం ప్రతి ఒక్కరు విధిగా జరుపుకొని విరివిరిగా మొక్కలు నాటి భూమిని కాపాడాల్సిన బాధ్యత మానవాళి పై ఉందని ఆయన అన్నారు. నల్లగొండలో జరిగే ధరిత్రి సదస్సును ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట నరసింహాచారి , ఎండి ఆఫీస్ ఖాన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి మునుగోడు, ఎస్ సుచరిత డిప్యూటీ రేంజ్ అధికారి , ఎం రాములు డిప్యూటీ రేంజ్ అధికారి, బి అఖిలేష్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి, ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జిట్టగోని వెంకటేశం, సామాజిక ఉద్యమ నాయకులు గుర్రాల పరమేష్, పందుల బిక్షం, జర్నలిస్టు నాయకులు ఐత రాజు సత్యం, ఉదయ్ లావణ్య చందన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శారజీపేట పీహెచ్‌సీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**ఆలేరు, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి)**





ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన మరియు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆలేరు మండలం శారజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వార్డులు, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిశుభ్రతపై ప్రత్యేక



దృష్టి సారించాలని సూచించారు. ప్రతిరోజూ శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, వారి హాజరు వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రతి సిబ్బంది విధిగా హాజరు నమోదు చేసుకుంటున్నారా లేదా అనే విషయాన్ని డైలీ అటెండెన్స్ లాగిన్ ద్వారా పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ప్రతిరోజూ ఓపీకి వచ్చే రోగుల సంఖ్య, వారి వివరాల నమోదు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించి ప్రతి రోగి వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో అవసరమైన ఔషధాలు సరిపడా అందుబాటులో ఉన్నాయా లేదా అని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు నిల్వలో ఉంచాలని, రోగులకు అందిస్తున్న మందుల వివరాలను సక్రమంగా రికార్డు చేయాలని ఆదేశించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి మనోహర్, వైద్య అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# కుక్కల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## పక్కాగా స్టేరలైజేషన్ చేయాలి

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

భువనగిరి,రూరల్ ఏప్రిల్ 1సామాజిక తెలంగాణ

భువనగిరి పట్టణంలోని హన్మాపురంలో,యానిమల్ బర్త్,కంట్రోల్ సెంటర్ (ఏబీసీ ) ను,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్థానిక ఏబీసీ సెంటర్లోని,ఉన్నటువంటి సౌకర్యాలను పరిశీలించి జిల్లాలోని 5 పురపాలక సంఘాలకు అనగా మోత్కూరు,ఆలేరు యాదగిరి గుట్ట,భువనగిరి పోచంపల్లి లకు సంబంధిం చిన వీధి కుక్కల అన్నింటికీ కూడా ఇక్కడే,స్టేరిలైజేషన్ మరియు వ్యాక్సినేషన్ చేయుటకు గాను తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ కొండల రావు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ కార్మికుల ధర్నా

చింతలపాలెం, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈజేఏసీ) పిలుపు మేరకు పులిచింతల జల విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్ ఆర్టిసన్, అన్-మాన్డ్, పీస్ రేట్ కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. దశాబ్దాలుగా విద్యుత్ సంస్థలకు సేవలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలను యాజమాన్యం పట్టించుకోవడం




లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించని పక్షంలో కమిటీ ప్రకటించిన కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 8, 2026 ఉదయం 9 గంటల నుండి నిరవధికంగా 'కరెంటోళ్ల సమ్మె' చేపడతామని ప్రభుత్వం, యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులతో పాటు భారీ సంఖ్యలో ఆర్టిసన్, అన్-మాన్డ్, పీస్ రేట్ కార్మికులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించాలని కార్మికులు కోరారు.

# చౌటుప్పల్ బార్ అసోసియేషన్‌కు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## - అధ్యక్షుడిగా తాడూరు పరమేష్ బాధ్యతల స్వీకరణ




చౌటుప్పల్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఎన్నికల అధికారులు చెన్నూరి రాధాకిషన్ రావు, కానుగుల వెంకటయ్యల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా తాడూరు పరమేష్, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పిట్టల బిక్షమయ్య, సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ, లైబ్రరీ సెక్రటరీగా నర్రి స్వామి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధిగా నకరికంటి జ్యోతి బాధ్యతలు స్వీకరించారు.



ఈ సందర్భంగా అధ్యక్షుడు పరమేష్ మాట్లాడుతూ చౌటుప్పల్‌లో న్యాయ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. అదనపు కోర్టు, సబ్ కోర్టు ఏర్పాటు, కోర్టులకు శాశ్వత భవన నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. న్యాయవాదుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్, ఎలమోని శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు రాపోలు వేణు, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, జెల్ల రమేష్, బడుగు శ్రీకాంత్, జక్కర్తి శేఖర్, దాచేపల్లి చంద్రబాబు, బొంగు గోపాల్, రిక్కల సుధాకర్ రెడ్డి, కట్టెల లింగస్వామి, అవ్వారు చేతన్, పాల పరమేష్, సిహెచ్ జంగయ్య, జె. శ్రీశైలం, భరత్ కుమార్, అయితేగొని శ్రీకాంత్, మల్లికార్జున్, విజయ్ తదితరులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామసభలు సమర్ధవంతంగా నిర్వహించాలి: నిడమానూరు ఎంపీడీఓ భువనగిరి రమేష్

నిడమానూరు, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి): నిడమానూరు మండలంలోని 29 గ్రామాల్లో గురువారం ఏప్రిల్ 02న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం గ్రామ సభలను సమర్ధవంతగా నిర్వహించాలని ఎంపీడీఓ భువనగిరి రమేష్ ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేకధికారులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండలంలోని 29గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామ సభలపై మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామసభల నిర్వహణపై అవగాహన కల్పించారు. అర్హులైన లబ్ధిదారులు పథకాల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, గ్రామ సభల నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రతలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల ప్రత్యేకాధికారులు, పంవచాయతీ కార్యదర్శులు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పథకాల అమలుకు గ్రామ సభలు కీలకం -- ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

**మునగాల, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):**

మునగాల మండలంలోని 22 గ్రామాల్లో నేడు(ఏప్రిల్ 02) నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం కింద గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతను పెంచడంతో పాటు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో గ్రామ సభలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ సభల నిర్వహణ విధానం, బాధ్యతలు, అనుసరించాల్సిన మార్గదర్శకాలపై అధికారులు విపులంగా అవగాహన కల్పించారు.



గ్రామ సభలకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ముందస్తుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం సులభంగా దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను సక్రమంగా నమోదు చేసి, సంబంధిత శాఖలకు సమయానుకూలంగా పంపించాలని తెలిపారు. గ్రామ సభల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల సమస్యలను వినిపించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.

# ఇసుక ట్రాక్టర్ జెసిబి పట్టివేత

**ఆలేరు ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి**

గ్రామంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్న రూ. ట్రాక్టర్లను ఇసుకను నింపేందుకు ఉపయోగిస్తున్న జెసిపి పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి యాదగిరిగుట్ట మండలంలోని ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ముగ్గురు ట్రాక్టర్ యజమానులు మర్రిగూడనికి చెందిన జెసిబి యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఆలేరు ఎస్ హెచ్ ఓ యాలాద్రి తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారికి వివరాలు తెలవాలని విజ్ఞప్తి చేశారు.



## ఇంటర్ విద్యార్థి ముద్ర నవీన్ అదృశ్యం

**చిలుకూరు ఏప్రిల్ 01:( ప్రజా జ్యోతి )**

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన ముద్ర నవీన్ (19) హైదరాబాద్ లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ పూర్తిచేసుకుని తేదీ 26.03.2026 గురువారం రోజున తన సొంత ఊరు నారాయణపురం గ్రామానికి వచ్చినాడు తేదీ30.03.2026 సోమవారం రోజు సాయంత్రం తన ఇంట్లో మొబైల్ పెట్టి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లాడు కానీ ఇంటికి రాలేదు దీంతో నవీన్ కోసం అతని తల్లి ముద్ర ధనలక్ష్మి బంధువుల ఇంటికి వెళ్ళాడేమో అని ఆరా తీసిన ఎలాంటి



సమాచారం లభించలేదు దీంతో తమ కుమారుడు కనబడటం లేదని బుధవారం చిలుకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, ఎస్సై హనుమా నాయక్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, నవీన్ ను చూసినవారు సెల్ నెంబర్ 8712686044 కు సమాచారం అందించాలని కోరారు,

## జయంతి నాటికి అంబేద్కర్ విగ్రహ ప్రహరీ పునర్నిర్మాణం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి కూడలిలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ పునర్నిర్మాణం కోసం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని తహసిల్దార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘాలు,



దళిత సంఘాలు, విద్యార్థి సంఘాలు కలిసి నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న అన్ని సంఘాల ప్రతినిధులు ఏకాభిప్రాయానికి వచ్చి, ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి నాటికి విగ్రహం చుట్టూ 25 అడుగుల పరిధిలో ప్రహరీ గోడ పునర్నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మండల అధికారులు హాజరై వెంటనే పనులు ప్రారంభించి జయంతి లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# అన్నప్రాసనతో ఆనందం... బాలామృతంతో ఆరోగ్యం!

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)**



ముని్సపాలిటీ పరిధిలోని 12వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో బాలామృతం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యానికి పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించి అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు బాలామృత ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ఉమారాణి, స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రామచంద్రరావును కలిసిన భిక్షం గౌడ్



**చౌటుప్పల్, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి )**

: బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన దూడల భిక్షం గౌడ్ బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. తనకు బాధ్యతలు అప్పగించినందుకు రామచంద్రరావుతో పాటు రాష్ట్ర నాయకులు డా. గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భిక్షం గౌడ్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తగా ప్రారంభమైన తన ప్రయాణం రాష్ట్ర స్థాయికి చేరుకోవడం గర్వకారణమన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్లూరులో రాజకీయ రణం

## సర్పంచ్ మామపై ప్రాణాంతక దాడి!

## కళ్లల్లో కారం చల్లి, ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా కొట్టిన ప్రత్యర్థులు

## గ్రామంలో ఉద్రిక్తత,భారీగా మోహరించిన పోలీసు బలగాలు

**కోదాడ రూరల్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం అడ్లూరు గ్రామం రాజకీయ కక్షలతో మరోసారి రగిలిపోయింది. గత కొంతకాలంగా సాగుతున్న వర్గ విభేదాలు చినికి చినికి గాలివానలా మారి, మంగళవారం అర్ధరాత్రి దారుణ హింసకు దారితీశాయి. గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యుడిని లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థి వర్గం జరిపిన దాడిలో బాధితుడు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్నాడు.

స్థానిక వివరాల ప్రకారం..

గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మామ రాత్రి సమయంలో పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా, అప్పటికే మాటు వేసిన ప్రత్యర్థి వర్గం ఒక్కసారిగా విరుచుకుపడింది. ఉపసర్పంచ్ భర్త, అతని అనుచరులు మరియు కొందరు వార్డు సభ్యులు ఈ దాడిలో పాల్గొన్నట్లు బాధితుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.?నిందితులు తొలుత బాధితుడిని అడ్డుకుని, కళ్లల్లో కారం చల్లారు. దీంతో ఆయన తేరుకునేలోపే ఇనుప రాడ్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు. బాధితుడు ప్రాణభయంతో కేకలు వేసినా వదలకుండా కాళ్లు, చేతులు విరిగేలా కొట్టారు. రక్తసిక్తమై స్పృహ కోల్పోయి రోడ్డుపై పడిపోవడంతో, చనిపోయాడని భావించిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు.

ఆసుపత్రిలో విషమ పరిస్థితి

పెద్దగా శబ్దాలు రావడంతో స్థానికులు అక్కడికి చేరుకుని, రక్తపు మడుగులో ఉన్న బాధితుడిని గమనించారు. వెంటనే అతడిని కోదాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

??ఈ ఘటనతో అడ్లూరులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేశారు.



గ్రామంలో గస్తీ నిర్వహిస్తున్న రూరల్ పోలీసులు.. ఎస్సై గోపాల్ రెడ్డి హెచ్చరిక

బుధవారం గ్రామంలో పర్యటించిన రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉద్రిక్తతలు రేకెత్తించేలా ఎవరు వ్యవహరించినా కఠిన



చర్యలు తప్పవని హెచ్చరించారు. “రాజకీయ విభేదాల పేరుతో హింసకు పాల్పడటం నేరం. అడ్లూరులో అల్లర్లు సృష్టించాలని చూస్తే సహించేది లేదు. ఇప్పటికే దాడికి సంబంధించిన నిందితులను గుర్తించే పనిలో ఉన్నాం. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదు” అని ఆయన స్పష్టం చేశారు.

# మోత్కూర్‌లో అయ్యప్ప స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

మోత్కూరు మే 1 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హరి హర సుతుడి అయ్యప్ప స్వామి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి అయ్యప్ప స్వామికి ప్రత్యేక సేవలు సమర్పించారు. భజనలు, హరినామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం భక్తిరసంతో నిండిపోయింది. ఆలయ అర్చకులు స్వామివారి మహిమలను వివరించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్ప సేవా సంఘ సభ్యులు, భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు.



# పదవి విరమణ తర్వాత సామాజిక సేవలో భాగస్వాములు కావాలి - ఎం ఇ ఓ ధర్మానాయక్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):**

ఎందరినో తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, శేష జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేయాలన్నారు మండల విద్యాధికారి ఎం ధర్మనాయక్. గురువారం మిర్యాలగూడ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు మాకమల్ల కాంతయ్య పదవి విరమణ సందర్భం గా నిర్వహించిన సమావేశంను ధర్మానాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది. కాంతయ్య గత 29 సంవత్సరాలుగా ఈ వృత్తిలో ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా చేశారన్నారు . సెకండ్ గ్రేడ్ టీచర్ గా దేవరకొండ డివిజన్లో పనిచేసి ఇటీవల పదోన్నతి పై ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ వచ్చి వారి సేవలను అందించారన్నారు . పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పదని, శేష జీవితం సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సందర్భంగా కాంతయ్య దంపతులను కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం పాఠశాలమిత్రబృందం వారిని పూలమాల, శాలువా, మెమెంటో



లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, వినోద,జానయ్య, మీనా, జంగయ్య, లక్ష్మయ్య, స్వామి, భవాని, శాంతాబాయి, రేణుక, తనుజ, సీమ, నస్రిన్, పేరయ్య, మంగమ్మ, పద్మ విద్యార్థులు మరియు వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ




మునగాల, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):
మునగాల మండలం బరాఖత్ గూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతులను నిర్వహిస్తూ విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను సమర్థవంతంగా నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, బి. అనూష, ఓఎస్ ఖాజా, మునగాల హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎస్. శ్రీనివాసరావు, సీఆర్పీ కోటేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థి విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మళ్లీ తెరపైకి పోలీస్ బెటాలియన్...

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాటలు నీటి మూటలేనా...?

## సంస్థాన్ నారాయణపురం లోని 255 సర్వే నెంబర్ లో 84.25 ఎకరాల కేటాయింపు

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 01, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 255 లో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. దీనితో ఈ ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటున్న రైతులలో మళ్ళీ ఆందోళనలు ప్రారంభమయ్యాయి. గత రెండేళ్లుగా పోలీస్ బెటాలియన్ ను ఈ భూమిలో ఏర్పాటు చేయవద్దంటూ ఉద్యమిస్తూ వస్తున్నారు. తెలంగాణలో రెండు పోలీస్ బెటాలియన్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 84.25 ఎకరాలు, ఆమనగల్లు లో 125 ఎకరాలను కేటాయించినట్లు పోలీసు శాఖ ప్రకటించింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోలీస్ బెటాలియన్ ఏర్పాటు కాకుండా చూస్తానని 255 సర్వే నెంబర్ లోని భూ బాధితులకు బహిరంగంగానే హామీ ఇచ్చారు. కానీ బుధవారం పోలీస్ శాఖ 14 వేలకు పైగా పోలీస్ ఉద్యోగాలను త్వరలో భర్తీ చేస్తామని ప్రకటిస్తూనే, మరో రెండు నూతన ప్రత్యేక పోలీస్ బెటాలియన్లను ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రకటించింది. అందులో ఒకటి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాగా, మరొకటి ఆమనగల్లు లో ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లుగా స్పష్టం చేసింది. దీనితో గత మూడు నెలలుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన హామీ తో స్తబ్దుగా ఉంటూ వచ్చిన భూ బాధితులు ఒక్కసారిగా ఆందోళనలు చెందుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ భూమిలో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయవద్దంటూ పలు రకాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ



వచ్చారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి మొదలు కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ, సిపిఐ , సిపిఎం, టిఆర్ఎస్ నేతలను ఇతర రాజకీయ పార్టీల నాయకులను ప్రజాప్రతినిధులతో పాటు కాంగ్రెస్ నేతలను కలుస్తూ పోలీస్ బెటాలియన్ ను ఈ ప్రాంతం నుంచి మార్చాలని కోరుతూ వచ్చారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పోలీస్ బెటాలియన్ ఏర్పాటు కాకుండా చూస్తారని హామీ ఇవ్వడంతో కొంత ఊరట చెందారు. బుధవారం నాడు పోలీస్ శాఖ బెటాలియన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించడంతో మళ్లీ సమస్య మొదటికే వచ్చిందని బాధితులు ఆందోళన చెందుతున్నారు.



## 255 సర్వే నెంబర్ లో 84.25 ఎకరాల కేటాయింపు

సంస్థాన్ నారాయణపురం మండల మండల కేంద్రానికి కూతవేటు దూరంలో సర్వేనెంబర్ 255 లో రాళ్లు రప్పలు చదువుతో కూడిన మొత్తం 144 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. ఇందులో 130 మంది సాగుదారులుగా గతంలో ప్రభుత్వ పట్టాలు అసైన్మెంట్ పట్టాలు పొందిన వారు ఉన్నారు. ఇందులో నుంచి 84.25 ఎకరాలను పోలీస్ బెటాలియన్ కు కేటాయించారు. మిగిలిన భూమిలో ధరణిలో 60 మంది వరకు 46 ఎకరాల లో నూతన పాస్ బుక్కులను పొందారు. మరి కొంతమందికి పాత పాసుబుక్కుల స్థానంలో ధరణి పాసుబుక్కులు రాలేదు. 11 ఎకరాలను సింగిల్ విండోకు మార్కెట్ కు కేటాయించారు. మరో 15 ఎకరాలలో గిరిజన తండా ఆధీనంలో ఉన్నట్లుగా తెలుస్తుంది. కొందరు బాధితులు ఇప్పటికే తమకు నూతన పాస్ పుస్తకాలు అందించాలని కోరుతూ కోర్టుకు వెళ్లారు. మరికొందరు గిరిజనులు తమకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తూ గిరిజన కమిషన్ను ఆశ్రయించారు. పోలీస్ శాఖ తాజాగా బెటాలియన్ కు ఈ భూమిని కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో మళ్లీ భూ బాధితులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది.



# ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

## ఉపాధ్యాయునిగా వెంకటేశ్వర రెడ్డి సేవలు అభినందనీయం

## పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్

నాగార్జునసాగర్,ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి

ఉన్నతమైన విలువలతో 37 సంవత్సరాల పాటు విద్యాశాఖలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ,వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన వెంకటేశ్వర్ రెడ్డి సేవలు వెలకట్టలేనివని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ కొనియాడారు,మంగళవారం నాగార్జున సాగర్‌లో




నిర్వహించిన వెంకటేశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిక్షం గౌడ్ పాల్గొన్నారు, అనంతరం సాలువాతో సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా బిక్షం గౌడ్ మాట్లాడుతూ వెంకటేశ్వర్ రెడ్డి తన ప్రస్థానాన్ని మారుమూల గ్రామంలో ప్రైవేట్ పాఠశాల స్థాపనతో మొదలుపెట్టి,సామాన్య విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి చేర్చారని గుర్తుచేశారు,ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టి,24 ఏళ్ల పాటు వివిధ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేశారని ప్రశంసించారు.అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారని,సంఘం బలోపేతానికి ఆయన అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల జాన్ రెడ్డి జిల్లా కార్యదర్శి,ఇరుమాది పాపిరెడ్డి పెద్దవూర మండల అధ్యక్షులు,దుర్గాప్రసాద్ కార్యదర్శి,అబ్బిడి కృష్ణారెడ్డి పెద్దవూర మాజీ జెడ్పిటిసి,గుడపర్తి రాజా ప్రసాద్ నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్,గోవర్ధన్ రెడ్డి, ఓఎస్డీ,భగవాన్ నాయక్ తిరుమలగిరి సాగర్ మండలం మాజీ ఎంపీపీ,రాష్ట్ర నాయకులు కన్నా బ్రహ్మానందరెడ్డి,అంజిరెడ్డి,వాసుదేవుల సత్యనారాయణ రెడ్డి,నర్సిరెడ్డి తదితర ఉపాధ్యాయులు,నాయకులు పాల్గొని వెంకటేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వార్డు సభలను విజయవంతం చేయాలి...

హాలియా,మార్చి1(ప్రజా జ్యోతి)




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా గురువారం వార్డుల్లో జరిగే సభలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సభల్లో ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి గృహజ్యోతి మహిళా శక్తి రేషన్ కార్డులు వడ్డీ లేని రుణాలు తదితర పథకాల విషయమై ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. వీటితోపాటు విద్య ఆరోగ్యం వ్యవసాయం సంబంధాల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఇట్టి సమావేశాలకు వార్డు ప్రజలు హాజరై ప్రభుత్వ పథకాలను అవగాహన చేసుకోవాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి వార్డు కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు బొంగరాల యేసు రాజు,కడమంచి ప్రమీల, చిట్టి ప్రోలు శ్రీదేవి, దేపావత్ ప్రసాద్ నాయక్,ఎడవల్లి మేరీ,నకిరేకంటి అన్నపూర్ణ పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అంకితభావానికి నిదర్శనంగా వెంకటేశ్వర రెడ్డి సేవలు

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో సాగర్ విలేకరుల బృందం

నాగార్జునసాగర్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి



ప్రభుత్వ విద్యా సంస్థలో కీలక పాత్రపోషించి 37 సంవత్సరాల పాటు నిరంతర విద్యను అందించిన వెంకటేశ్వర రెడ్డి పదవీ విరమణ వేడుకలు ఘనంగా మంగళవారం ఆయన నివాసంలో నిర్వహించారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ విలేకరుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై,ఆయనను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు,పదవీ విరమణ అనేది ఒక బాధ్యత నుండి విశ్రాంతి మాత్రమేనని,సమాజానికి ఆయన అనుభవం ఎప్పుడూ అవసరమని విలేకరులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి,శ్రీనివాస్ రెడ్డి,ప్రముఖ జర్నలిస్ట్ సంఘాల నాయకులు కనకరాజు,నరసింహ ,మల్లికార్జున రావు,శర్మ,లింగన్న, సత్యనారాయణ, రాజు,అప్పారావు,రవి, శివరాం ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులపై కేంద్ర ప్రభుత్వ దాడి

## 4 లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలి

## ఏఐటీయూసీగౌరవ అధ్యక్షులు చాపల శ్రీను

మునుగోడు, ఏప్రిల్,01,( ప్రజా జ్యోతి)

కేంద్ర ప్రభుత్వం నేటి నుండి అమలు చేయబోతున్న నూతన 4 లేబర్ కోడ్లు కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి అని,ఇది చట్టాల మార్పు కాదు కార్మిక హక్కుల అపహరణ కార్మికుల శ్రమను చౌకగా మార్చి, పెద్ద కార్పొరేట్ సంస్థల లాభాల కోసం రూపొందించిన దోపిడీ విధానాలు మాత్రమేనని, దీనిని వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఏఐటీయూసీ మునుగోడు మండల.సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బ్లాక్ డేగా పాటిస్తూ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా అధ్యక్షుడు చాపల శీను.మాట్లాడుతూ కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం ప్రతి కార్మికుడు ఈ పోరాటంలో భాగస్వామి కావాలని పని గంటల పెంపు శ్రమ దోపిడీ పెరుగుదలకొత్త కోడ్ల ద్వారా పని గంటలను పెంచే అవకాశం ఉందన్నారు. ఇది కార్మికుల ఆరోగ్యం, జీవన నాణ్యతను దెబ్బతీస్తుందని, ఉద్యోగ భద్రత లేకపోవడం 300 మందికి లోపల ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ప్రభుత్వం అనుమతి లేకుండా ఉద్యోగాలను తొలగించే స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా ఉద్యోగ భద్రత పూర్తిగా నశిస్తుందన్నారు. యూనియన్ హక్కులపై పరిమితులు పెట్టారని కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడం, సమ్మె చేయడం వంటి హక్కులను పరిమితం చేస్తూ కార్మికుల స్వరాన్ని అణచివేయడం జరుగుతోందన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ పెరుగుదల పర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగాలను ప్రోత్సహించడం ద్వారా కార్మికులను అస్థిర జీవితానికి నెట్టివేస్తున్నారన్నారు. వేతనాలు, సంక్షేమంపై దెబ్బ మినిమమ్ వేతనాలు, బోనస్, సామాజిక భద్రత వంటి అంశాలను బలహీనపరచి కార్మికుల హక్కులను తగ్గిస్తున్నారన్నారు . కార్యక్రమంలో.ఏఐటీయూసీ. మండల కార్యదర్శి బెల్లం శివయ్య అధ్యక్షుడు దుబ్బ వెంకన్న పందుల చిన్న నరసింహ బొ బొల్లు. శ్రీను లింగస్వామి ఏరుకొండ నగేష్ గిరి ఇరిగి యాదయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ అవార్డు గ్రహీత రెండో వర్ధంతి సభ

## యుద్ధం-శాంతి కవితా సంకలనం ఆవిష్కరణ

## దాసి సుదర్శన్ జీవితం ఒక అద్భుత కాన్వాస్ బి.సాంబశివరావు

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**

ప్రముఖ చిత్రకారుడు,జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ జీవితం ఒక నిలువెత్తు కాన్వాస్ వంటిదని మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు బి. సాంబశివరావు కొనియాడారు.బుధవారం నాగార్జునసాగర్‌లోని దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళానిలయంలో ఆయన రెండవ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు,

ఈ సందర్భంగా దాసి సుదర్శన్ సతీమణి స్వతంత్రమ్మతో పాటు అభిమానులు, తెలిపారు అనంతరం మిత్రులు,కవులు మరియు కళాకారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ,మహానుభావులు ఎప్పుడూ సామాన్యంగానే కనిపిస్తారని,సుదర్శన్ ఆ కోవకే చెందుతారని అన్నారు.సాగర్ ప్రాంతంలో ఏ చిత్రకళా ప్రదర్శన జరిగినా,ఏ సాహిత్య వేదిక పంచుకున్నా ఆయన జ్ఞాపకాలు చిరస్మరణీయంగా ఉంటాయని పేర్కొన్నారు.భారతీయ సంస్కృతి,ప్రస్తుత సమాజంలో మానవీయ విలువల స్థితిగతులపై బి.సాంబశివరావు విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు.అనంతరం సమాజ వికాసంలో పుస్తకాలు పోషించే కీలక పాత్రను పలువురు రచయితలు వివరించారు.ఈ సంస్కరణ సభకు సుమారు 300 మంది కవులు,కళాకారులు రచించిన యుద్ధం శాంతి కవితా సంకల్నాన్ని ఈ వేదికపై ఆవిష్కరించారు,ఈ వేడుకల్లో భాగంగా కల్వకుర్తికి చెందిన కట్ట కోటేశ్వరరావు,సమత






దంపతుల కుమారుడు,ఏడవ తరగతి విద్యార్థి రిక్కీ తేజ్ చార్కోల్ పెన్సిల్‌తో గీసిన చిత్రాల ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.చిన్న వయసులోనే రిక్కీ ప్రదర్శించిన ప్రతిభను ప్రతి ఒక్కరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో చిత్రకళానిలయం నిర్వహణ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు,గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్,కె.వి, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింగ్,కవి రాజు, సమతా ప్రసాద్,మట్టి మనిషి పాండురంగారావు,బాలేశ్వర్,హరికృష్ణ, స్వతంత్ర,మున్నా,విష్ణుమూర్తి,డాక్టర్ పగడాల నాగేందర్,దుర్గాప్రసాద్,బి. రామయ్య,బండారు విజయ,కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.




# ఆలేరు పట్టణంలో సిపిఐ ఇంటింటి ప్రచారం ప్రారంభం

## -- ప్రజా ఉద్యమాలకు నిధి సేకరణకు పిలుపు

**ఆలేరు, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి)**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆలేరు పట్టణంలో సిపిఐ ఇంటింటి ప్రచార కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిధుల సేకరణ కోసం నాయకులు షాప్ టు షాప్ తిరిగి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా



సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని, ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రజలను చైతన్యపరచడానికి ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు.ఏప్రిల్ 1 నుండి 10వ తేదీ వరకు గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం కొనసాగుతుందని సిపిఐ పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.ప్రజలు ఉద్యమాలకు సహకరించి నిధుల సేకరణలో భాగస్వాములు కావాలని కోరింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు కందుల మధు, సిపిఐ నాయకులు ఆంజనేయులు, గిరబోయిన స్వామి, ఓదయ్య, మాటూరి జానమ్మ, బొడ్డు ఆంజనేయులు, చందు, క్రాంతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కమిషనర్ గా రంజిత్ కుమార్ బాధ్యతల స్వీకరణ

చిట్యాల ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్ గా ఎ.రంజిత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ దండు శ్రీను మార్చి 31 న పదవీ విరమణ పొందటంతో నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రంజిత్ కుమార్ చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు (వాణిజ్య, ఇంటి, నల్ల) చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా




నూతన కమిషనర్ కి మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీతా రమేష్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నుజహాత్ ఫాతిమా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి పాల్పడిన ఇద్దరు మహిళలు అరెస్ట్ -- రిమాండ్‌కు తరలింపు

**మల్లేపల్లి, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండల పరిధిలో దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అజ్మీరా రమేష్ హెచ్చరించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం, కొండమల్లేపల్లి గ్రామంలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. బుధవారం దేవరకొండ రోడ్డులో తహసీల్దార్ కార్యాలయం ముందు వాహనాలు తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పదంగా ప్రవర్తించిన ఇద్దరు మహిళలు పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంటనే పట్టుకున్నారు.పట్టుబడిన మహిళలు జంగాల కాలనీకి చెందిన పర్వతం కోటమ్మ (భర్త



ఆంజనేయులు), దుద్దుర్ కి వీరమ్మ (భర్త రాంబాబు)గా గుర్తించారు. వీరు గ్రామంలో చెత్త సేకరించుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు.మార్చి 30 అర్ధరాత్రి వినాయక బైక్ రిపేర్ షాప్‌లోకి చొరబడి అల్యూమినియం వస్తువులు దొంగతనం చేసి, వాటిని అమ్మడానికి తీసుకెళ్తున్న సమయంలో పోలీసులు వారిని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను జుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. అతితక్కువ సమయంలో కేసును ఛేదించిన ఎస్సై అజ్మీరా రమేష్‌తో పాటు క్రైమ్ స్టాఫ్ హేము, భాస్కర్‌లను పై అధికారులు అభినందించారు.

# రంగారెడ్డిలో అక్రమంగా నిర్మించిన ఐదంతస్థుల భవనం కూల్చివేత

**హైదరాబాద్:**

రంగారెడ్డి జిల్లా పరిధిలోని శాస్త్రిపురం కాలనీలో అక్రమంగా నిర్మించిన ఐదంతస్థుల భవనాన్ని హైడ్రా అధికారులు కూలగొట్టారు. శాస్త్రపురం కాలనీలో సర్వే నెంబర్ 134/20లో సుమారు 6500 గజాల విస్తీర్ణంలో ఉన్న పార్క్ స్థలాన్ని కబ్జా చేసి భారీ భవన నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణంపై హైడ్రా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పోలీసుల బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది ఆపరేషన్ ప్రారంభించారు. అక్రమంగా నిర్మించిన నాలుగు నుండి ఐదు అంతస్తుల భవనాలను జెసిబిల సహాయంతో కూల్చివేశారు. పూర్తిగా నేలమట్టం చేస్తూ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ చర్యలతో కాలనీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# నాటో నుంచి తప్పుకునే అంశాన్ని పరిశీలిస్తున్నాం: ట్రంప్

ఇంటర్నెట్ డెస్క్:

నాటో నుంచి తప్పుకునే అంశాన్ని తమ దేశం పరిశీలి స్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ) సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధంలో నాటో దేశాలు తమకు సహకరించడం లేదని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు నాటో నుంచి అమెరికా వైదొలిగే ఆలోచనలో ఉన్నట్లు బ్రిటన్‌కు చెందిన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ చేపట్టిన సైనిక చర్యకు మిత్రదేశాలు మద్దతు ఇవ్వడం లేదని.. వాళ్లు విఫలమైనందు వల్లే ఆ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.నాటో కూటమిని కాగితపు పులిగా అభివర్ణించారు ట్రంప్. నాటో విశ్వసనీయతపై తనకు ఎప్పటి నుంచో చాలా సందేహాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా బ్రిటన్ యుద్ధనౌకల దుస్థితిపై ట్రంప్ నేరుగా విమర్శలు గుప్పించారు. 'మీకు నావికాదళమే లేదు. మీరు చాలా పాతబడిపోయారు. పైగా మీ వద్ద పనిచేయని విమాన వాహక నౌకలు ఉండేవి' అని ఎద్దేవా చేశారు. యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ రక్షణ వ్యయాన్ని పెంచాలా? అని సదరు రిపోర్టర్ ప్రశ్నించగా.. తానేమీ సలహా ఇవ్వనని, ఆయనకు నచ్చింది చేసుకోవచ్చన్నారు.

### ట్రంప్ వ్యాఖ్యలపై యూకే ప్రధాని..

ట్రంప్ వ్యాఖ్యలపై బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌ను సదరు పత్రిక ప్రశ్నించగా.. నాటోకు తమ దేశం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. నాటో కూటమిని ఇప్పటివరకూ ప్రపంచం చూసిన అత్యంత సమర్థవంతమైన ఏకైక సైనిక కూటమిగా ఆయన అభివర్ణించారు. కొన్ని రోజులుగా తనపై, నాటో దేశాలపై ఎంతో ఒత్తిడి ఉందన్నారు. తాను తీసుకునే ఏ నిర్ణయమైనా బ్రిటిష్ జాతీయ ప్రయోజనాల కోసమే అని స్టార్మర్ స్పష్టం చేశారు.

# ఎన్డీయే వస్తే తమిళనాడును దక్షిణ ప్రదేశ్‌గా మార్చేస్తారు: స్టాలిన్

తిరుచ్చి:

తమిళనాడు అభివృద్ధికి డీఎంకే తిరిగి అధికారంలోకి రావడం తప్పనిసరని రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ (ఫీఖ క్ఖుశ్రీఱఅ) అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే-బీజేపీ కూటమిని చిత్తుగా ఓడించి దానిని బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్, మణిపూర్ తరహాలో తమిళనాడులో అల్లర్లు సృష్టించేందుకు కాషాయం పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనిపించే ఘర్షణలు, మూకదాడులు తమిళనాడులో లేవని, కాషాయం పార్టీ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఎన్డీయే అధికారంలోకి వస్తే తమిళనాడు పేరును 'దక్షిణ ప్రదేశ్'గా మార్చేందుకు కూడా వెనుకాడదని ఓటర్లను హెచ్చరించారు. తిరుచ్చి జిల్లా నుంచి బుధవారంనాడు ఎన్నికల ప్రచారాన్ని స్టాలిన్ ప్రారంభించారు. జిల్లా నుంచి సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ తరఫున పోటీ చేస్తున్న 9 మంది అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం సాగించారు. రాజ్యసభలో పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)ను ఆమోదించడం ద్వారా మైనారిటీలు, శ్రీలంక తమిళులను అన్నాడీఎంకే, పీఎంకే వంచించాయని స్టాలిన్ విమర్శించారు. 'అప్పట్లో సీఏఏ ప్రభావం ఏ ఒక్కరిపై పడదని పళనిస్వామి సమర్థించారు.

# శాలిగౌరారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సుడిగాలి పర్యటన

### ప్రభుత్వ సంస్థల తనిఖీ

### ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో సిబ్బందికి సూచనలు

నల్లొండ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు, తాగునీరు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. వన మహోత్సవం కింద రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకుగాను అన్ని గ్రామాలలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని, నర్సరీలలో పెంచుతున్న మొక్కల గురించి గ్రామసభలలో ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, వల్లాల, అడ్లూరు గ్రామాలలో పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వ పనులను తనిఖీ చేశారు. ముందుగా వల్లాల గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న వనమహోత్సవం నర్సరీని తనిఖీ చేశారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలు, వాటి రకాలు, గ్రామపంచాయతీ ద్వారా వాన కాలంలో నాటనున్న



మొక్కల టార్గెట్, మొక్కలు నాటే స్థలాల గుర్తింపు, గృహాలకు పంపిణీ చేసే మొక్కలు, జియో ట్యాగింగ్ తదితర వివరాలన్నింటిని ఏపీఎం శంకరయ్య, ఏపీవో జంగమ్మ, వన సేవకుడు తంబయ్య ద్వారా అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు పోస్తూ సంరక్షించాలని, నర్సరీలో పెంచుతున్న మొక్కల విషయాలను గ్రామసభలో గ్రామస్తులకు చదివి వినిపించి వారి అభిప్రాయం సేకరించి గ్రామానికి అవసరమైన మొక్కలను పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని, వానకాలంలో నాటనున్న మొక్కలకు ముందే స్థలాలను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని, గ్రామానికి నిర్దేశించిన 13800 మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గ్రామస్తుల ఉదయం నడకకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వల్లాల గ్రామ చెరువులో ఉపాధి హామీ పథకం కింద కూలీలు ఫిష్ పాండ్ తవ్వుతుండగా తనిఖీ చేశారు. కాగా ఉపాధి హామీ పథకం కింద 6 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 3000 పని దినాలు కల్పించేందుకు ఫిష్ పాండ్ పనులు చేపట్టగా, కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతమంది వస్తున్నారని......? పని ఎప్పుడు ప్రారంభించారని......? మెజర్మెంట్ ఎంత తీసుకున్నారని......? అడిగారు. ఎండలకు పనిచేయలేక పోతున్నామని కూలీలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా ఉదయం వచ్చి పని చేసుకోవాలని, తక్కువ పని చేస్తే తక్కువ వేతనం వస్తుందని, అలా కాకుండా ఎక్కువ పనులు చేసుకున్నప్పుడు ఎక్కువ వేతనం వచ్చేలా చూడాలని ఫిష్ పాండ్ తో పాటు, ఫీడర్ ఛానల్, ఇతర పనులు చేసుకోవాలని చెప్పారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మస్టర్, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు, తాగునీటిని కల్పించాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ గ్రామంలో కట్టగూరు సుధారాణి అనే లబ్ధిదారు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీని సందర్శించి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం నిర్వహించనున్న గ్రామ సభకు సంబంధించి సర్పంచి తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులతో చర్చించారు. గ్రామసభకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గ్రామ అధికారులు అందరికీ తెలియజేయాలని, అదేవిధంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అందర్నీ గ్రామసభకు ఆహ్వానించాలని, మినిట్స్ రికార్డు చేయాలని, గ్రామ సభలో ఏమైనా గ్రామ సమస్యలు ఉన్నట్లయితే చర్చించాలని తెలిపారు. కాగా గ్రామానికి సంబంధించి పాఠశాల సమస్యను, విద్యుత్ సమస్యను, పాత బిల్లుల విషయాన్ని సర్పంచ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి యోగ తరగతి గదిని తనిఖీ చేశారు. పాఠశాలలోని తాగునీటి ఆరో ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసుకొని తక్షణమే మరమ్మతులు చేయించాలని, పిఎంసి బోర్డు ఏర్పాటు చేయాలని, డ్యూయల్ డెస్కులను తక్షణమే ఫిట్ చేయించాలని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ను ఆదేశించారు. అనంతరం వంటగదిని, డైనింగ్ ను పరిశీలించి కట్టెలపై వంట వండుతుండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే కట్టెల ద్వారా వండడాన్ని నిలిపివేసి గ్యాస్ పై వండాలని వంట మనుషులను, పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. తెలంగాణ మోడల్ స్కూల్ పిఎం శ్రీ కింద చేపట్టినందున మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలంలోని అడ్లూరు గ్రామంలోని





అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శామ్, మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని ప్రైవేటు భవనంలో నిర్వహిస్తుండగా ప్రభుత్వము ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అంగన్వాడి కేంద్రం మంజూరు చేసిందని తెలుసుకొని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్ లను, గుడ్లు, బియ్యం, ఆయిల్ తదితర వంట సరుకులను తనిఖీ చేశారు. అనంతరం ఇదే గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనాలను తనిఖీ చేశారు. గతంలో గ్రామానికి 50 డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు కాగా, 25 మాత్రమే పూర్తయ్యాయని, తక్కినవి ఆగిపోవడాన్ని సర్పంచ్ లక్ష్మి, వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మిషన్ భగీరథ నీరు సగం గ్రామానికి వస్తున్నదని, సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామ సమాఖ్య భవనానికి ఎస్ బి ఎంలో టాయిలెట్లు మంజూరు చేయాలని డిఆర్డిఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దార్ వరప్రసాద్, వల్లాల పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఎంఈఓ సైదులు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

